పత్రికాప్రకటన కాకినాడ జనవరి 09, 2020.

దారిద్య్రరేఖకు దిగువనఉన్న పేదలందరికి వచ్చే ఉగాదినాటికి ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు ఇందుకు అవసరమైన చర్యలు రెవిన్యూ అధికారులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరి వి.ఉషారాణి తెలిపారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో ఇళ్లస్థలాల మంజూరుకు చేపట్టవల్సిన చర్యలపై ప్రభుత్వ సెక్రటరి ఉషారాణి, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సెక్రటరి ఉషారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు అమలులో ముఖ్యమైనది పేదవారికి ఇళ్ల స్థలాల మంజూరు ఒకటని, దీనిని ఉగాది నాటికి అమలు చేసి ఇళ్లు లేని పేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయనుందన్నారు. గ్రామాన్ని ఒక యూనిట్‌గా చేసి విఆర్‌ఓ ప్రభుత్వభూములు గుర్తించి తనిఖీలు నిర్వహించాలన్నారు. అదే విధంగా ఇళ్లకు అనుకూలమైన ప్రభుత్వ భూములను గుర్తించి ఇళ్లు లేని పేదవారికి ఇవ్వడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములు ఆక్రమించి కోర్టుల్లో కేసులు వేస్తే తాహసిల్థార్లు బాధ్యత తీసుకొని కౌంటర్లు వేయడంతో పాటు కేసుహియరింగు క్లోజ్ అయ్యే వరకు తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ సెక్రటరి ఉషారాణి ఆదేశించారు. ఆక్రమణ భూములకు సంబంధించి చేపట్టవల్సిన చర్యలపై జాయింట్ కలక్టరు మానిటరీ చేయాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలు చేస్తే ఆ వివరాలు రెవిన్యూ అధికారులు సేకరించాలని ఆమె సూచించారు. గతంలో మంజూరు చేసిన ఇళ్లస్థలాలు సక్రమంగా లబ్ధిదారులకు అందకపోతే వాటిని రద్దు చేసి క్రొత్త స్థలాలకు మంజూరుకు తగు చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. నవరత్నాల్లో ఇచ్చే స్థల పట్టాలను ప్రభుత్వం లబ్ధిదారుల పేరున రిజిష్టరు చేసి ఉచితంగా ఇస్తుందని దీనికి లబ్ధిదారుల నుండి స్టాంపు, రిజిస్ట్రేషన్, పట్టాకు 21రూ.లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వభూముల్లో ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆమె తెలిపారు. తెల్లరైసు కార్డు లేదా మీ సేవ ఇచ్చే ఆదాయ దృవపత్రం ఉండాలని, ఆధార్ లింక్ అప్ చేయాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్లు ఇళ్ల స్థలాల పంపిణీకి సహకారమందించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్ చేసి ప్లాట్స్ కేటాయించి వాటికి నెంబర్లు ఇచ్చి సరిహద్దులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సెక్రటరి ఉషారాణి ఆదేశించారు. వాటికి మౌలిక సౌకర్యాలు, త్రాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైయిన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ, జెసి-2 జి.రాజకుమారి, సబ్ కలక్టర్లు రాజమహేంద్రవరం, రంపచోడవరం ఆర్.మహేశ్ కుమార్, ప్రవీణ్ ఆదిత్య, ఆర్‌డిఓలు ఎజి.చిన్నికృష్ణ, ఎస్.మల్లిబాబు, గణేష్ కుమార్, భవానీప్రసాద్, ఎ.వెంకటరమణ, హౌసింగ్ పిడి వీరేశ్వరప్రసాద్, డ్వామా పి.డి పి.శ్యామల, మున్సిపల్ కమీషనర్లు, టిడ్‌కో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)